రాగం :   తాళం :   గానం :

రచన : గిడుగు రాజేశ్వర రావు   సంగీతం : కె. రామాచారి

# 7. గువ్వలాగ

ప॥ గువ్వలాగ నా వాకిట నేకువ రివ్వున వాలినదెవరో
నవ్వులతో నా హృదయ కవాటము నయముగ తట్టినదెవరో? ॥గు॥

చ॥1 మౌన వీణపై మమతల తీగల మరి మరి నిలిపిన దెవరో
మధురమైన సంగీత లహరిలో మనసును మార్చిన దెవరో? ॥గు॥

చ॥2 జీవితమంతా చీకటి కాదని చింతను బాపిన దెవరో
కాళరాత్రి కొక వేకువ కద్దని కౌగిట చేర్చిన దెవరో ॥గు॥